# ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- బీఆర్ఎస్ గెలుపునకు కంకణబద్ధులై శ్రమించాలి
- రాబోవు ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం
- సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి
- బూర్గంపాడు మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం

## రేగన్న గెలుపే అంతిమ లక్ష్యం



**బూర్గంపాడు, అక్టోబర్28(కెరటం ప్రతినిధి)**

ప్రతి ఒక్క సోషల్ మీడియా కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, రేగన్న గెలుపే అంతిమ లక్ష్యమని, బీఆర్ఎస్ గెలుపునకు కంకణబద్ధులై శ్రమించాలని, రాబోవు ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని, పినపాకలో రేగన్న గెలుపు నల్లేరు మీద నడకేనని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. బూర్గంపాడు మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం శనివారం సారపాకలోని బీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ మండలంలో ఉన్న 57 బూత్‌లలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులను, మండల స్థాయిలో సమన్వయకర్తలు నియమించడం గూర్చి సోషల్ మీడియా మండల బాధ్యులతో చర్చించారు. అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ.. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచనల మేరకు బూర్గంపహాడ్‌లో సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావు చేసిన అభివృద్ధి పనులపై ప్రతి గడపకూ చేరేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అందుకు మండలంలో పూర్తి స్థాయిలో సోషల్ మీడియా కమిటీలను నియమించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియాదే కీలక పాత్ర ఉంటుందని, పూర్తి స్థాయిలో బూత్ లెవల్‌లో కమిటీలను ఏర్పాటు చేసి తర్వాత మరోమారు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, బూర్గంపహాడ్ టౌన్ ప్రసిడెంట్ ఎండి సోహెల్ పాషా, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణోత్ శ్రీను, మండల నాయకులు సాయిబాబా, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గంగపురి చంద్రశేఖర్, సోషల్ మీడియా వారియర్స్ మహేష్, వెంకటేశ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

